సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 120 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం | 03.09.2025



## తెలుగు జాతీయ సదస్సుకు కోడం కుమార్

3 లో

## కేసీఆర్‌ను ముట్టుకుంటే.. రాష్ట్రం అగ్నిగుండమే..

- కవిత సస్పెండ్ను స్వాగతిస్తున్నాం..
- కార్యకర్తలకు అండగా ఉంటా..
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

2 లో





# మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

- సీజనల్ వ్యాధులుపైన అప్రమత్తంగా ఉండాలి
- వైద్య అరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహా

**జనగామ, మన చౌరాస్తా :** పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా అన్నారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి రాష్ట్ర వైద్య అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సీటీ స్కాన్ యంత్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జనగామ జిల్లా వైద్య అరోగ్య శాఖ అధికారులతో ఆసుపత్రిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో మెడికల్ కాలేజీ , నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులతో పాటు నిర్వహణ లపై చర్చించారు. పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, సీఎంఎస్‌ల పనితీరుపై వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కాలేజ్ విద్యార్థుల కోసం నిర్మిస్తున్న హాస్టళ్ల నిర్మాణ పనులపై, సీజనల్ వ్యాధుల కట్టడిపై చర్చించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా



కృషి చేయాలని మంత్రి జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, డీఎంహెచ్‌వో మల్లికార్జున్, జీజీహెచ్ సూపరింటెండెంట్ రాజలింగం, మెడికల్ కాలేజీ ప్రినిపాల్ నాగరాణి, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

wanted

విలేకరులు కావలెను




మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way



# ఫలించిన ఎమ్మెల్యే పల్లా కృషి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన సీటీ స్కాన్ సేవలు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, కలెక్టర్ రిజ్వాన్ బాషా మంగళవారం ప్రారంభించారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సిటీ స్కాన్ సేవలు లేకపోవడం వల్ల పేదలు దూర ప్రాంతాలకు వెళ్లి అనేక ఇబ్బందులు పడుతున్నారని పలుమార్లు అసెంబ్లీ వేదికగా సమస్యను లేవనెత్తారు. సంబంధిత మంత్రి, అధికారులకు వినతి పత్రాలను అందించారు. ప్రభుత్వం స్పందించి ఆసుపత్రిలో సీటీ స్కాన్ అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. స్పందించిన ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో సీటీ స్కాన్ అందుబాటులో తేగా మంగళవారం మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. సందర్భంగా మంత్రిని ఎమ్మెల్యే పల్లా శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.



మన చౌరాస్తా
The Complete News way
03.09.2025 బుధవారం
Mana Chourasta
2



# కేసీఆర్‌ను ముట్టుకుంటే..
# రాష్ట్రం అగ్నిగుండమే..

- కవిత సస్పెండ్ను స్వాగతిస్తున్నాం..
- కార్యకర్తలకు అండగా ఉంటా..
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, మన చౌరాస్తా : 'కేంద్రం మోడీ ప్రభుత్వం.. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు ఒక్కటై బీఆర్‌ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై క్రుటలు చేస్తున్నారు.. కేసీఆర్ ముట్టుకుంటే రాష్ట్రం అగ్నిగుండంగా మారడం ఖాయం..' అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హెచ్చరించారు. ప్రమాదవాత్తు గాయపడి కోలుకున్న పల్లా మంగళవారం తిరిగి ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ఆయనకు బీఆర్‌ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి బయలుదేరిన ఆయన బచ్చన్నపేట మండలం పోచన్నపేట మీదుగా జనగామ జిల్లాలో ప్రవేశించి భారీ ర్యాలీగా జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఓ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి బీఆర్‌ఎస్ ఆత్మీయ సమావేశంలో పల్లా మాట్లాడారు. 'తెలంగాణ రాష్ట్రం తెచ్చినందుకు.. రైతులకు 24 గంటలు కరెంటు ఇచ్చినందుకు.. రైతు బంధు, రైతు బీమా ఇచ్చినందుకు.. ప్రస్తుత ప్రభుత్వం కేసీఆర్‌పై సీబీఐ కేసు పెడుతుంది..' అని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ఒక్కటై కేసీఆర్‌పై బీఆర్‌ఎస్ పార్టీపై కుట్రలు చేస్తోందని ఆరోపించారు. కేసీఆర్ అంటే ఒక్కడు కాదు.. ఓ శక్తి అని.. ఆయనను టచ్ చేస్తే రాష్ట్రం భగ్గుమంటుందని హెచ్చరించారు. ఎన్ని కేసులు పెట్టినా.. బెదిరింపులకు పాల్పడినా బీఆర్‌ఎస్ నాయకులు భయపడని అన్నారు.

## బచ్చన్నపేటలో పల్లా యాత్ర

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ఇటీవల ప్రమాదంలో గాయపడి కోలుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని బచ్చన్నపేట మండల పోచన్నపేట గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. కేసీఆర్ చౌరస్తా నుండి బచ్చన్నపేట చౌరస్తా వరకు భారీ పాదయాత్ర నిర్వహించగా, టపాసులు పేల్చి, గజమాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ 'బచ్చన్నపేట మండలంలోని ప్రతి గ్రామం తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం అయింది. స్వరాష్ట్రం సాధించిన తర్వాత సీఎం కేసీఆర్ గోదావరి జలాలతో గుడి చెరువు నింపడం చారిత్రక ఘట్టం. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాల్లోకి నెట్టేస్తోంది. కేసీఆర్ పాలనలో రైతులు ఎరువుల కోసం రోడ్లపైకి రాలేదు' అని పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులను కంటికి రెప్పల వంటి కాపాడుకుంటానని పల్లా భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణ రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, చల్ల శ్రీనివాసరెడ్డి, పులిగిల్ల పూర్ణచందర్, ఇమ్మడి జితేందర్ రెడ్డి, కొండి వెంకటరెడ్డి, దూడల కనకయ్య గౌడ్, ఎండి ఫిరోజ్, మూషిని రాజు, కంసానీ మహేందర్ రెడ్డి, వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, గంధమల నరేందర్, షబ్బీర్, జావేద్ పాల్గొన్నారు.

## కవిత సస్పెండ్ కరెక్టే..

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సస్పెండ్ కరెక్టే అని ఎమ్మెల్యే పల్లా అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అంటే ఏ ఒక్కరిది కాదని, తమ పార్టీ కార్యకర్తల కోసం తన పర తేడా లేకుండా కేసీఆర్ ముందుకు సాగుతారని, పార్టీ లైన్ దాటిన వారిపై ఆయన ఉపేక్షించబోరని పల్లా అన్నారు. ఇందుకు కవిత సస్పెండ్ నిదర్శనం అన్నారు. కేసీఆర్ ఎప్పుడూ కార్యకర్తల వైపే ఉంటారని స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్‌ఎస్ సీనియర్ నేత గద్దల నర్సింగరావు, జనగామ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పోకల జమున, మాజీ మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగం, మాజీ కౌన్సిలర్లు తాళ్ల సురేశ్‌రెడ్డి, ముస్త్యాల దయాకర్, బండ పద్మ, ధర్మపురి శ్రీనివాస్, ఉడుగుల నర్సింహులు, బీఆర్‌ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, ఎండీ యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.











# ప్రజా సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** ఎన్నికల హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని మాజీ ఎంపిటిసి ఎండి మసూద్ అన్నారు. జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాలపై, మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల కేంద్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎండి మసూద్ మాట్లాడుతూ, 'వైయస్సార్ మహానేత. ఆయన ఆచరణలో పెట్టిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోంది. రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత కరెంటు, రేషన్ సన్నబియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్, ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత' అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకల బాలరెడ్డి, యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, నాయకులు జంగిటి విద్యానాథ్, ఆముదల మల్లారెడ్డి, సందీప్, బాలకిషన్ గౌడ్, మాసాపేట రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం నాగేష్ ఐలయ్య, సిద్ది రాములు, గుట్ట డైరెక్టర్లు సూత్రపు రామకృష్ణ, నిమ్మ కరుణాకర్ రెడ్డి, పెనువెల్లి వెంకన్న, కాశిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, పర్వతం యాదగిరి, చింతల కర్ణాకర్, వద్ది ఎల్లయ్య, అంబాల ఆగయ్యగౌడ్, కోక్కలకొండ బాబు, అవధూత శ్రీనివాస్, కొండా హరికృష్ణ, నీల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్లు అందుబాటులో ఉండాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ, మన చౌరాస్తా :** వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ వడ్డేపల్లిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా ఓపి, గర్భిణీలు, బాలింతలకు సంబంధించిన రికార్డులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సరిపోల్చి చూసిన అనంతరం రికార్డులలో సమగ్ర వివరాలు నమోదు చేయకపోవడంపై సిబ్బందిని కలెక్టర్ మందలించారు. ఆరోగ్య కేంద్రంలోని పలు విభాగాలను సందర్శించి వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులో లేకపోవడంపై కలెక్టర్ ఆరా తీయగా తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు ల్యాబ్ టెక్నీషియన్ డిప్యూటేషన్ పై పంపించినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య కలెక్టర్ కు తెలియజేశారు. పేషెంట్స్ కు వైద్య పరీక్షలను ఎలా నిర్వహిస్తున్నారని కలెక్టర్ అడగగా వారంలో రెండు రోజులపాటు ( సోమ, శుక్రవారాలు) స్టాఫ్ నర్స్ ద్వారా రక్త నమూనాలను సేకరించి వాటిని తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ కు పంపిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వివరణ ఇచ్చారు. అదేవిధంగా వడ్డేపల్లిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిర్మిస్తున్న శాశ్వత భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, వడ్డేపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాలిక, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ రాస్తారోకో

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలతో, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ సూచనల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు మండల సురేందర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై చేస్తున్న వ్యాఖ్యలను తప్పుబడుతూ మాజీ జెడ్పిటిసి వంగ రవి మాట్లాడుతూ - "పిల్లర్లు కృంగితే రిపేర్ చేయించుకోవాలి గాని, నీటిని సముద్రంలో వృధా చేయడం ప్రభుత్వ అసమర్థత" అన్నారు. మాజీ ఎంపీపీ జక్కుల అనిత మాట్లాడుతూ "కెసిఆర్ నేతృత్వంలో నిర్మించిన కాళేశ్వరం లక్షల ఎకరాలకు నీరు అందించి రైతుల కళ్లలో ఆనంద భాష్పాలు తెప్పించింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టును నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోంది" అని విమర్శించారు.

## తెలుగు జాతీయ సదస్సుకు

# కోడం కుమార్



**జనగామ, మన చౌరాస్తా :** హైదరాబాద్ నగరంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ కామర్స్ సంస్థ నిర్వహిస్తున్న 'తెలుగు సాహితీమూర్తుల సమాలోచన' జాతీయ సదస్సుకు కోడం కుమారస్వామికి ఆహ్వానం అందింది. తెలుగు సాహితీమూర్తులు కాళోజీ నారాయణరావు, దాశరథి సోదరులు కృష్ణమాచార్య, రంగాచార్య, డాక్టర్ సి.నారాయణరెడ్డి శత జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ కామర్స్ డిగ్రీ పీజీ, కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న (బుధవారం) ఒకరోజు జాతీయ తెలుగు సాహిత్య సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా "కాళోజి నారాయణరావు కవిత్వం మానవతా వాద దృక్పథం" అనే అంశంపై కోడం కుమారస్వామి పత్ర సమర్పణ చేసి ప్రసంగించనున్నారు. కోడం కుమారస్వామి ప్రస్తుతం వరంగల్ నగరంలోని ఎల్బీ విద్యా కళాశాలలో తెలుగు విభాగంలో సీనియర్ అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. మరోవైపు కవిత్వం, సాహితీ సృజన కళారంగాల్లో తనవంతుగా సేవలందిస్తున్నారు.




# బండి సంజయ్ సైకిల్ కానుక

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తకొండ, మల్లారం గ్రామాల్లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.మండల ఎంఈఓ సునీత రాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించి త్రిపుల్ ఐటీలో ఎక్కువ సీట్లు పొందాలని కోరారు. భవిష్యత్తులో బండి సంజయ్ గర్వపడేలా ఉండాలని ఆకాంక్షించారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో మార్పు తెస్తున్నాయని తెలిపారు. బండి సంజయ్ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నారని అభినందించారు. మొదటి తరగతి నుంచి ఏడవ తరగతి వరకు విద్యార్థులకు మోడీ కిట్ (బ్యాగులు, కిట్లు) ఇవ్వనున్నట్లు, 7వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు రాబోయే మూడేళ్లలో సైకిళ్లు అందజేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యులు పైడిపల్లి పృథ్వీరాజ్, మండల నాయకులు శక్తికేంద్ర ఇంచార్జిలు దొంగల వేణు, పెద్ది శివ, కాలేరు వికాస్, దొంగల రాన ప్రతాప్, బుజ్జపురి పృథ్వీరాజ్, మహిళా నాయకురాలు అంబిర్ కవిత, సిద్ధమల్ల రమేష్, సదానందం, రమేష్, పయ్యావుల రాజు, రెడ్డి సమ్మయ్య, సాయి వంశీ, మరుపాక వివేక్, మహేష్, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్, మన చౌరాస్తా :** శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణ భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి సెప్టెంబర్ 30 వ తారీకు వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు. 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉన్నందున జిల్లాలో డీఎస్పీ లేదా ఆ పై స్థాయి అధికారుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదన్నారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు.

## శ్రీనగర్ కాలనీలో అన్నదానం



**నల్లగొండ, మన చౌరాస్తా :** గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక 15వ వార్డు శ్రీనగర్ కాలనీలో బండ్ల శ్రీనివాస్ రెడ్డి కుమారుడు బండ్ల భాను ప్రకాష్ రెడ్డి యూఎస్ఏ, జన్మదిన సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు మహా అన్నదాన ప్రసాద వితరణ గావించారు. అన్నదానానికి కాలనీలోని ప్రజలందరూ వేలాదిగా తరలివచ్చి వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే, టూ టౌన్ ఎస్సై సైదులు, 15వ వార్డ్ కౌన్సిలర్ , ఖయ్యూం బెగ్, మరొక కౌన్సిలర్ బుర్రిచైతన్య, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మధుసూదన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేయగా వారిని బండ్ల శ్రీనివాస్ రెడ్డి దంపతులు ఘనంగా సన్మానించారు. బండ్ల శ్రీనివాస్ రెడ్డి ప్రకాష్ రెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి, మౌనిక రెడ్డి ఆర్థిక సహకారంతో అన్నదానం నిర్వహించగా కార్యక్రమంలో బండ్ల పార్వతమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరాజు, మిర్యాల స్వామి, ఉమ్మారెడ్డి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరపాలి



**చేర్యాల, మన చౌరాస్తా :** శాంతియుత వాతావరణంలో ఎవరికి ఇబ్బంది కలగకుండా నిమజ్జనం జరపాలని చేర్యాల సిఐ శ్రీను, ఎస్సై నవీన్ అన్నారు. మంగళవారం రోజున ఆకునూరు గ్రామంలో గణేష్ మండప నిర్వాహకులు, ప్రజలతో సమావేశమై నవరాత్రుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.

మన చౌరాస్తా
The Complete News way
03.09.2025 బుధవారం
Mana Chourasta



# అభివృద్ధి పనులను స్పీడప్ చేయండి

### వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, మన చౌరాస్తా :** జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్లో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్పాయ్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్ భూసేకరణ పురోగతి, గుండు చెరువు, ఖిలా వరంగల్, నిర్వాసితులకు పరిహారం, చెల్లింపు, పర్యాటక ప్రదేశంగా ఉరుసుగుట్ట అభివృద్ధి, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కులో గ్రీనరీ, చెరువులకు ఎఫ్‌టీఎల్ ఏర్పాటు తదితర అంశాల పురోగతిని సమీక్షించి సమర్థ నిర్వహణకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ రాంప్రసాద్, ఈఈ కిరణ్ కుమార్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, ఎస్ ఇ ఎన్పిడిసిఎల్ గౌతమ్ రెడ్డి, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, కుడా పిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ ఉర్స్ గుట్ట వద్దగల రంగ సముద్రం చెరువును పరిశీలించి పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయుటకు తగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కుడా అధికారులను ఆదేశించారు.

## ఘనంగా డామరేశానంద గురూజీ శత జయంతి

**జనగామ, మన చౌరాస్తా :** మూడున్నర దశాబ్దాల క్రితం 1989 లో జనగామలో శ్రీసాయిబాబ దేవాలయం స్థాపించి అనేక మంది శిష్యులకు భక్తి మార్గం చూపి, డామరేశానంద గురువు గా ప్రసిద్ధి చెందిన పాలకుర్తి లక్ష్మీనరిసింహశర్మ శత జయంతి వేడుకలు సెప్టెంబర్ 2 న జనగామ శ్రీ సాయిబాబ దేవాలయం ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. ఆలయ పూజారి కోదండరామశర్మ ఈ రోజు ప్రత్యేకంగా నిర్వహించిన పూజా కార్యక్రమం లో వందలాది శిష్యులు, భక్తులు పాల్గొన్నారు. ముందుగా గణపతి ప్రార్ధన తో ప్రారంభించి శ్రీ రాజేశ్వరంభ సహిత డామరేశానందనాథ గురు పల్లకి సేవ అనంతర గురు పరంపర పై భజనలు చేసారు. సుకేశ్ మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్నారుల సాంప్రదాయ నృత్య ప్రదర్శన వీక్షకులను ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా గురూజీ ఆలయం నిర్మాణం కోసం తలపెట్టిన సంకల్పం సాకారం ఆయన అప్పటి విశేషాలను గుర్తు చేస్తూ గురూజీ పట్టుదల గురించి శిష్యులు గుర్తు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొన్నారు.





## ఫిర్యాదులపై వంటనే స్పందించాలి

### వరంగల్‌సీపీ సన్‌ప్రీత్‌సింగ్

**హనుమకొండ, మన చౌరాస్తా :** ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్‌కమిష నర్ సన్ ప్రీత్ సింగ్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా సీపీ మంగళవారం వర్ధన్నపేట పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్‌స్టేషన్ చేరుకున్న సీపీకి పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం ఆయన సిబ్బంది నిర్వహించిన పరేడ్‌తో పాటు కిట్ ఆర్టికల్స్‌తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్‌స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్‌ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతో పాటు, మర్యాద పూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఆయన వెంట వెస్ట్ జోన్‌డీసీపీ రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్, ఎస్సైలు సాయి బాబు, రాజు పాల్గొన్నారు.



## మహానేత వైఎస్ఆర్‌కు నివాళి

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16 వ వర్ధంతిని కొమురవెల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మన దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల అందరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకొని ఎప్పటికీ సజీవంగా ఉంటారని అన్నారు. వారు అమలు చేసిన సంక్షేమ పథకాలు ఎంతోమంది రైతుల, నిరుపేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయని అని అన్నారు .ఈ కార్యక్రమంలో కాగిత శ్రీనాథ్ రెడ్డి, లింగంపల్లి కనకరాజు, జంగాని రవి, సామలపల్లి రమేష్, బొచ్చు ఎల్లయ్య యాదవ్, గొల్లపల్లి కనకయ్య, బత్తిని నర్సింలు, జనగాం శ్రీకాంత్, చింతల పరశరాములు, ఎరుపుల రాజు, గుండా మహేష్, ఉప్పుల వంశీకృష్ణ, గోదల నవీన్, నాయకులు కోల్బాయ్ కనకయ్య, మేడికుంట శ్రీనివాస్, ముత్యం అంజయ్య, దాసరి కిషన్, కొరిమి శ్రీనివాస్, దువ్వల రమేష్, చింతల రమేష్ పాల్గొన్నారు.

### చేర్యాలలో...

**చేర్యాల, మన చౌరాస్తా :** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, ఫీజు రియంబర్స్మెంట్ లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి వైయస్సార్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, నాయకులు ఆడెపు చంద్రయ్య, పాల లక్ష్మీనారాయణ, తడక లింగం, గూడ రాజిరెడ్డి, పశ్చిమడ్ల సతీష్, ముస్త్యాల యాదగిరి, ఆడెపు నరేందర్, ఎండి కాజా, అంబాల రాములు గౌడ్, పోతుగంటి ప్రసాద్, నీలం సన్నీ, అల్లం రవి, తుమ్మలపల్లి శ్రీనివాస్, వెంకటయ్య గౌడ్, మల్లి గారి నరసింహులు, ఇప్పకాయల రామచంద్రం, గుడాల శ్రీనివాస్, చింతల మల్లేశం, బోదాసు నాగేంద్ర బాబు, నీలం చింటూ, బండి శ్రీనివాస్, దినేష్, నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

### భీమదేవరపల్లిలో..

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన అద్భుతమైన సంక్షేమ పథకాలు పేద ప్రజల గుండెల్లో ఆయనను చిరస్మరణీయుడిగా నిలిపాయని కాంగ్రెస్ నాయకులు గుర్తుచేశారు.మంగళవారం వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా వైఎస్సార్ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో దేవుడిగా నిలిచారని అన్నారు. విద్యార్థుల కోసం ఫీజు రీయింబర్స్మెంట్, పేదలకు ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, రైతులకు రుణమాఫీ వంటి పథకాల ద్వారా ప్రజల మనసులు దోచుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలయ్య, సీనియర్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.